




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 29 నవంబర్ 2025


## ఫిలా టెలి ఎగ్జిబిషన్‌ని తిలకించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు




**ఖమ్మం (సూర్య బ్యూరో):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు నగరంలోని ఎన్ఎస్పీ కాలనీలో ఉన్న డిబిఆర్సి భవన్ లో ఏర్పాటు చేసిన ఫిలా టెలి ఎగ్జిబిషన్ ను శుక్రవారం తిలకించారు. ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేసిన ప్రాచీన పోస్టల్ స్టాంప్ ల సేకర ణను, ప్రాచీన నాణేలు, ప్రస్తుత నాణేలను విద్యార్థులు

2లో

## ఎన్నికల విధులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి....

-సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు

-ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలి

-ప్రసార మాధ్యమాల ప్రకటనలపై నిఘా పెట్టాలి

-పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్‌ను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు




**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఎన్నికల విధులను అధికారులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు, పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి సెల్, మీడియా సెంటర్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు

2లో




2లో

## డిసెంబర్ 3న..

## హైద్రాబాద్‌లో మహా ధర్నా..!

-పుష్కర కాలంగా పరిష్కారం కాని జర్నలిస్టుల సమస్యలు

-మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావాలి

- ప్రెస్ మీట్ లో టీ యు డబ్ల్యూ జె (ఐ జె యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ్ నారాయణ,- పాల్గొన్న జిల్లా, రాష్ట్ర నాయకులు, జర్నలిస్టులు

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

రాష్ట్రంలో సంవత్సరాలుగా జర్నలిస్ట్ ల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం పై నిరసన వ్యక్తం చేస్తూ డిసెంబర్ 3న హైద్రాబాద్ లోని మసాబ్ ట్యాంక్ వద్ద ఉన్న రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టేకోల రామ్ నారాయణ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం

## కటుదిట్టమైన ఏర్పాట్లతో గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ...

- సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు

-జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో మొదటి విడత నామినేషన్ల ఘట్టం

-ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-చిమ్మపూడి, కోయచెలక గ్రామ పంచాయతి కార్యాలయంలో మొదటి విడత పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఎన్నికల నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మొదటి విడత గ్రామ పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిశీలించారు. చిమ్మపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కోటపాడు, చిమ్మపూడి,

2లో

సూర్య
www.suryaa.com
శనివారం 29 నవంబర్ 2025

# కట్టుదిట్టమైన ఏర్పాట్లతో గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ...

మొదటిపేజీ తరువాయి

కోయచెలక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేగులచెలక, కోయచెలక, శివాయిగూడెం గ్రామాల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశం సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవోను సంప్రదించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కర పత్రాలు, గోడపత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల



అధికారులను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేసేందుకు అవగాహకు హెల్ప్ డెన్స్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, లింగనాయక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను ప్రణాళిక



# బద్ధంగా నిర్వహించాలి....

మొదటిపేజీ తరువాయి

ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను రూపొందించిందని వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమని అన్నారు. 1077 టోల్ ఫ్రీ నెంబర్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే క్షేత్ర స్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో పనిచేసే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలైన్స్ బృందాల వివరాలను నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో ఎన్నికలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ జరగాలని, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేసుకుని వెంటనే క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలకు సమాచారం అందించాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణ పట్ల అపోహలు కలిగే దుష్ప్రచారాలు గమనించిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం చేరే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బృందం మూడు షిఫ్టులలో 24 గంటల పాటు పనిచేస్తుందని, దానికి అనుగుణంగా సిబ్బంది నియామకం, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డీపీఆర్ఓ ఎం.ఏ. గౌస్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు మురళి, రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న.. హైద్రాబాద్‌లో మహా ధర్నా..!

మొదటిపేజీ తరువాయి

యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, నర్వనేని వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శి మైస పాపారావు, మాజీ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పుష్కర కాలంగా జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్య ల పరిష్కారంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని రామ్ నారాయణ ఆరోపించారు. మాటలకే పరిమితం అయ్యాయని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్ట్ ల సమస్య లను వెంటనే పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అవుతున్నా మాటలతో కాలం గడుపుతూ జర్నలిస్టుల సమస్యలును పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా లో ముగ్గురు మంత్రులు ఉన్న గాని, సమాచార శాఖ మంత్రి కూడా జిల్లాకు చెందిన వారు ఉన్నా గాని, జర్నలిస్ ల సమస్యలు పరిష్కారం విషయంలో మాటలకే పరిమితం అయ్యారని వాపోయారు. జర్నలిస్టు ల సమస్య లైన అక్రిడిటేషన్



కార్డులు మంజూరు, హెల్త్ కార్డుల పంపిణి, ఇంటి స్థలాలు కేటాయింపు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో జర్నలిస్ట్ లు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహా ధర్నా పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ ప్రెస్ మీట్ లో యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల భూపాల్, మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి జనార్ధన చారి, కోశాధికారి ఏలూరు వేణుగోపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్, మేడి రమేష్, కెమెరా జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు ఆలస్యం అప్పారావు, ఫోటో జర్నలిస్టుల అధ్యక్షుడు కమటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాదంపై తిరుగుబాటు చేసిన విప్లవ వీరుడు పూలే

## -బాగం హేమంతరావు

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

తరతరాలుగా ప్రజలను అజ్ఞానం నుంచి దోపిడీ చేస్తున్న మనువాదంపై సామాజిక తిరుగుబాటు చేసిన విప్లవ వీరుడు మహాత్మా జ్యోతిబాపూలే అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ గిరిప్రసాద్ భవన్లో శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే 129వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ఆధిపత్య వర్గం మను స్మృతి దేశంలో ప్రజలను శుద్రులు, అతి శుద్రుల పేరుతో చదువుకు దూరం చేసిందని వారికి విజ్ఞానం అందుకుండా చేసిందన్నారు. దోపిడీ అణిచివేతకు గురవుతున్న శుద్రుల, అతి శుద్రులను మహిళలను చైతన్యవంతుల్ని చేయడానికి -నాటి సామాజిక కట్టుబాట్లను ఎదిరించి 1948లో విద్యా బోధన కోసం పాఠశాలను ప్రారంభించారన్నారు. ఇందు కోసం పూలేతో పాటు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే అనేక అవమానాలను భరించారన్నారు. వారిని -ఆదర్శంగా తీసుకుని బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం పోరాడారన్నారు. యదృశ్చికమైన 1948 లో కారల్ మార్క్స్ పెట్టుబడిదారి దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటం చేయాలని కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను విడుదల చేశారు. సరిగ్గా ఆ కాలంలోనే మన



దేశంలో జ్యోతిరావు పూలే మనుధర్మంపై పోరాటం చేస్తూ -శుద్రులు, అతి శుద్రులు, మహిళలకు ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించారన్నారు. పూలే జీవితం నేటి తరానికి -ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, బిసి హక్కుల సాధన కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె -లక్ష్మి నారాయణ, జిల్లా సమితి సభ్యులు పేరబోయిన మోహన్రావు, గాయకులు దాసరి రాము, నాయకులు జ్వాలా నర్సింహారావు, నంబూరి శంకర్రావు, వాడపల్లి యాకయ్య, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఫిలా టెలి ఎగ్జిబిషన్ ని తిలకించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు



మొదటిపేజీ తరువాయి

ఆసక్తిగా గమనించారు. పోస్ట్ కార్డులను, ఎన్వలప్ కవర్లను పరిశీలించారు. అనతి కాలం నుంచి మొదలుకొని ఇప్పటివరకు అందుబాటులో ఉన్న పోస్టల్ స్టాంపులు, నాణేలను తిలకించి వాటి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోస్టల్ శాఖ అందుబాటులో ఉంచిన పోస్టల్ స్టాంప్ లతో పాటు పలు దేశాల పోస్టల్ స్టాంప్ లు, ప్రాచీన కాలంలో వాడిన నాణేలను ఎగ్జిబిషన్లో

# 'ఏదులాపురమును మరో లగచర్లగా తయారు చేయొద్దు'

- గిరిజనుల భూములు జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదు
-కేసులు ఉపసంహరించుకోకపోతే మంత్రి పొంగులేటి కార్యాలయం ముట్టడిస్తాం
- తక్షణం గిరిజనుల భూములు గిరిజనులకు అప్పగించాలి
- లేనియెడల పంచాయతీ ఎన్నికల్లో గిరిజనుల ఆగ్రహం చూడాల్సి వస్తుంది
- రాష్ట్ర ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడు రాజేశ్ నాయక్ సవాల్





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఎంతో ప్రశాంతంగా ఉన్న ఎదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాన్ని మరో లగచర్లగా తయారు చేయవద్దని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గతంలో గిరిజనులకు కేటాయించిన అసైన్డ్ భూములను వివిధ గిరిజన సంఘాల నాయకులు, బాధిత గిరిజన రైతులతో కలిసి పరిశీలించారు. సర్వే నంబర్ 136కు సంబంధించిన భూమిలో గతంలో తాము వేసుకున్న ఫెన్సింగ్, మామిడి, ఆయిల్‌పామ్ మొక్కలను రెవెన్యూ, పోలీస్ అధికారులు బలవంతంగా తీసివేసిన ప్రాంతాన్ని బాధితులు బానోతు కృష్ణ, రామ్మూర్తి సంఘం నాయకులకు క్షేత్రస్థాయిలో చూపించారు. అనంతరం అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, ఇతర సంఘ నాయకులతో కలిసి రాజేశ్‌నాయక్ మాట్లాడారు. ఒక్కటి కాదు, రెండు కాదు 45 ఏళ్ల కిందట గిరిజనులకు నాటి ప్రభుత్వం అసైన్డ్ పేరుతో భూములు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారికి పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా ఆ తర్వాత ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 2010 సంవత్సరంలో ఇదే భూమిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కోవాలని ప్రయత్నం చేసిందని, ఇప్పుడు మరోసారి అదే ప్రయత్నం కొనసాగించడం జరిగిందన్నారు. ఒక్కరోజు ముందుగానే నోటీసులు ఇచ్చి గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసి రెవెన్యూ అధికారులు గిరిజనుల భూముల్లో ప్రభుత్వ భూమి స్థలంగా బోర్డు పెట్టడం సరికాదన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన బాధిత గిరిజనుడిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, అదే వ్యక్తి పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా ఉద్యోగం నుండి సైతం సస్పెండ్ చేయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గిరిజన ఓట్లతో గెలిచి ఇలా గిరిజనుల భూములను అధికారులు లాక్కుంటుంటే చూడటం సరికాదన్నారు. తక్షణం గిరిజనుల భూమిని గిరిజనులకు అప్పగించాలని, వారిపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని వేలాదిమంది గిరిజనులతో కలిసి ముట్టడిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లోని అనేక ప్రదేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తుందని, ఇలాంటి చర్యలు ఉపసంహరించుకోకపోతే పంచాయతీ ఎన్నికల్లో గిరిజనులు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దశాబ్దాలుగా గిరిజనులకు ఉన్నటువంటి భూమిని వారికి అప్పగించాలని, లేనియెడల ప్రత్యక్ష పోరాట కార్యాచరణ సిద్ధం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు కిషన్ నాయక్, సుశీల, కేశవ నాయక్, చందులాల్, ఆర్ పి ఐ పార్టీ నేత నకిరేకంటి సంజీవరావు, రాంబాబు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మ సోత్రం దశరథ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయి, ఎల్ హెచ్ పి ఎస్ కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు కుష నాయక్, ఖమ్మం జిల్లా సేవాలాల్ అధ్యక్షుడు గుగులోతు నెహ్రూ నాయక్, సేవాలాల్ సేన భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జరుపులా లచ్చు నాయక్, బంజారా జిల్లా నాయకులు ధర్మావత్ హరి నాయక్, వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ లకావత్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ధరణిలో సమస్యకు.. భూభారతిలో మోక్షం!

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాకు చెందిన ఓ ఎన్నారై 2022లో ధరణిలో పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కానీ దరణిలో ఆ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో ఆ నాటి నుంచి నిరాశలో ఉన్న అ ఎన్నారైకి భూ భారతిలో మోక్షం లభించింది. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాలతో రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్ మూడు రోజుల్లో ఎన్నారై కు పాస్ బుక్కులు భూ భారతిలో జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు కు చెందిన పసుపులేటి రాజగోపాల్ అమెరికాలో స్థిరపడ్డారు. అతనికి ఏదులాపురం రెవిన్యూలోని సర్వే నంబర్ 19లో 1గుంట, సర్వేనెంబర్ 20 లో 31 గుంట, 327 సర్వే నెంబర్లు 20 గుంటలు భూమి ఉంది. దీనికోసం తన ఎన్నారై పోర్టల్ నుంచి 2022లో ధరణి లాగిన్‌లో అప్లికేషన్ చేసుకున్నాడు. కానీ దీనిపై అప్పటి అధికారులు స్పందన లేకపోవడంతో అది అలాగే తహసీల్దార్ లాగిన్ లో ఉండిపోయింది. ఈ నేపథ్యంలో సదరు ఎన్నారై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వాట్సాప్ ద్వారా తన పరిస్థితిని విన్నవించారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్ కు సమాచారం అందించారు. దీనిని తన లాగిన్ లో పరిశీలించిన తహసీల్దార్ అప్లికేషన్ లో ఉన్న సమస్యలను సదరు ఎన్నారై తో చర్చించారు. అలాగే ఇక్కడి వారి కుటుంబ సభ్యుడైన వెంపటి



సురేందర్ ద్వారా పత్రాలు తెప్పించుకొని, పూర్తిస్థాయిలో పరిశీలన చేసి పాస్‌బుక్ జారీ చేశారు. ఆ భూమికి సంబంధించిన పత్రాలను శుక్రవారం తన కార్యాలయంలో సురేందర్కు అందజేశారు. కాగా పాస్ బుక్ ఇష్యూ కావడం పట్ల ఎన్‌ఆర్ఐ పసుపులేటి రాజగోపాల్ తన వాట్సాప్ వేదికగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తాసిల్దార్ రాంప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు సుమారు మూడు సంవత్సరాల పైబడి ఉన్న సమస్య పరిష్కారం కావడం పట్ల హర్షం వ్యక్తపరిచాడు భూ భారతిని తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపాడు.

# రూరల్ మండలం జిపిఓ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
గ్రామ పరిపాలన అధికారి రూరల్ మండల కమిటీని శుక్రవారం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కాచిరాజీగూడెం జీపీవో గా పనిచేస్తున్న వనం శ్రీనివాస్, కార్యదర్శిగా ఎం.వీపాలెం జీపీవోగా పనిచేస్తున్న పద్మ, కోశాధికారిగా ఆరెంపుల జీపీవోగా పనిచేస్తున్న ప్రసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా వీరాబాబు, కోటేశ్వరరావు, రమేష్, అనిల్, నాగేంద్రబాబు, నర్సింగ్ నాయక్, కొండల్రావు, అనిత, కవిత, రమ్యశ్రీ రవికుమార్లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ రూరల్ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. భూ భారతి చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని తహసీల్దార్ జీపీవోలకు సూచించారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో జీపీవోలు ముందుండాలన్నారు. నూతన కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కల్లూరు నవంబర్ 28 (సూర్య న్యూస్)**
కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్. గృహప్రవేశ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే రాగమయి దయానందుకు భాగం దంపతులు చీరను బహుకరించారు. అనంతరం జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పాలడుగు సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి తొలి నామినేషన్



**వైరారూరల్(సూర్య న్యూస్):-**
రెండవ సాధారణ గ్రామపంచాయతీ 2025 ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని పాలడుగు లో సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుంచి రాయల కిరణ్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ప్రతి పల్లెల్లో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని, రానున్న రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు.
సంవత్సరాలుగా గ్రామంలో పాలకులు మారిన గ్రామ అభివృద్ధిలోకి రాలేదని ఎన్నో సమస్యల గ్రామంలో ఉన్నాయని ప్రజలందరూ తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, తప్పకుండా గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇ.భాస్కరరావు, స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ కరీముల్లా ఖాన్, కోసూరు రామకృష్ణ, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు బి. లక్ష్మయ్య, మోదుగు యేసు, మోదుగు వెంకటి, రాజు, ఏసురత్నం, రవి, పుల్లయ్య, పుట్ట మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో గెలుపు గుర్రాల కోసం వేట

-గెలుపు కోసం ప్రధాన పార్టీల వ్యూహ రచన

-అధికార పార్టీలో పోటీపడుతున్న అభ్యర్థులు

-పొత్తులో కీలకం కానున్న కామ్రేడ్ లు

కూసుమంచి,సూర్య మేజర్ న్యూస్

పంచాయతీ ఎన్నికల్లో అధికారక ప్రకటన రావడం,ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఓట్ల పండుగ మొదలైంది. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి,ఖమ్మం గ్రామీణం మండలాల్లో పంచాయతీ ఎన్నికలు రెండో విడతలో జరుగనున్నాయి.దీంతో ప్రధాన పార్టీలు గ్రామ స్థాయిలో బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ మొదలు పెట్టాయి. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో బలపరిచే పార్టీతో పాటుగా,అభ్యర్థి గుణగణాలు, స్థానికంగా ప్రజలతో కలిగిన ఉన్న సత్సంబంధాలు, వ్యవహార శైలి గెలుపోటములపై ప్రభావం చూపుతాయి.

దీంతో ఆర్థికంగా బలమైన ,వివాదరహిత అభ్యర్థుల కోసం పార్టీలు వేట కొనసాగిస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూపంచాయతీ ఎన్నికల్లో గెలిచి, మెజార్టీ పంచాయతీ పీఠాలను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పట్టు దలతో ఉండగా,ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి.బీజెపి సైతం గుర్తింపు కోసం ప్రయ త్నాలు ముమ్మరం చేయగా,కామ్రేడ్(కమ్యూనిస్ట్)లు కీలకంగా మారనున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీచేస్తామని తెలుగుదేశం నాయకులు ఇప్పటికే ప్రకటించారు.

### ఓట్ల కోసం అభ్యర్థుల పాట్లు..!

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులు పంచాయతీ రిజర్వేషన్లు ప్రకటించడం,ఎన్నికల నగారా మోగడమే ఆలస్యం పోటీచేసే అభ్యర్థులు గ్రామాల్లో ఓటర్లను మచ్చిక చేసే పనిలో నిమగ్నమయ్యారు.గ్రామంలోని వీధులన్నీ తిరుగుతూ చిన్న,పెద్దా తేడా లేకుండా ఓటర్లను కలిసి,పోటీలో నిలబడుతున్నా.. సహకరించాలంటూ అభ్యర్థిస్తూ ఓట్ల కోసం పాట్లు



పడుతున్నారు.గ్రామంలోని పాత గొడవలను మరచిపోయి,గిట్టని వారితో మాట కలుపుతూ ఓట్ల కోసం నానా తిప్పలు పడుతున్నారు.సర్పంచ్ పదవి కోసం కక్షలను,పగను పట్టించుకోకుండా ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ఓటే ముఖ్యమంటూ పడరాని పాట్లు పడుతున్నారు.

### ఏకగ్రీవం కోసం అధికార పార్టీ ప్రయత్నాలు..!

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవం కోసం అధికార పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది.దీనికి తోడు గ్రామాల్లో ప్రజలంతా చర్చించుకుని పంచాయతీలను ఏకగ్రీవం చేస్తే 10 లక్షల రూపాయల గ్రాంట్ ఇస్తామని ఇటీవల వ్యవసాయ,చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించడంతో ఏకగ్రీవాలకి ప్రాధాన్యత సంతరించుకుంది.పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలతో కలిపి 134 గ్రామ పంచాయతీల్లో,1222 వార్డులకి రెండో విడతలో ఎన్నికలు జరుగనున్నాయి.నామినేషన్ ల ప్రక్రియ మొదలైతే ఆశావహ అభ్యర్థుల పంచాయతి ఓ కొలిక్కి వస్తుంది.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

-వైరా ఎస్సై పుష్పాల రామారావు

వైరా రూరల్ (సూర్య న్యూస్):-



సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని వైరా ఎస్ఐ పుష్పాల రామారావు ఓ ప్రకటనలో హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల పై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు.వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం.. షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైె ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు వైరా పట్టణ పోలీసులు అన్ని గ్రామాల వాట్స్ ఆప్ గ్రూప్ లలో ఉంటూ ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా హద్దు మీరి సోషల్ మీడియా లో విమర్శలు చేస్తే చర్యలుంటాయని పేర్కొన్నారు.

# పత్రిక విలేకరిని పరామర్శించిన మాజీ మాజీ ఎమ్మెల్యే సండ్రా



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి మండలంలో శుక్రవారం పర్యటించారు. పలువురుని పరామర్శించారు. వీఎం బంజర్ గ్రామానికి చెందిన ప్రముఖ పత్రిక విలేఖరి వంగా షణ్ముఖ ఇటీవల అనారోగ్యానికి గురై బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. అట్టి విషయం తెలుసుకున్న సండ్ర వెంకట వీరయ్య వి ఎం బంజర్ లోని షణ్ముఖ గృహంలో కలుసుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కనగాల వెంకటరావు, వంగా గిరిజాపతి, చెక్కిలాల మోహన్ రావు, లక్కినేని వినీల్, పొట్లపల్లి నాగప్రసాద్, వంగా చిన్న పండు, తావు నాయక్, మల్లెల శ్రీనివాసరావు, మల్లెల సతీష్, గౌస్, వేముల సురేష్ మరకాల వెంకీ, మరకాల చంటి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న డాక్టర్ మట్టా

కల్లూరు నవంబర్ 28( సూర్య న్యూస్)





మున్సిపాలిటీ పరిధి గోపాలకుంటలో అర్వేపల్లి కృష్ణ కిషోర్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకకు శు క్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పాల్గొని లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణాల కోసం ప్రజల ఎదురుచూసిన ప్రయోజనం లేకుండా పోయిందని ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేద ప్రజల ఆకాంక్ష నెరవేరిందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ,మంత్రులకు ,స్థానిక ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. గృహప్రవేశానికి హాజరైన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కాంగ్రెస్ నాయకులను లబ్ధిదారులు కిషోర్ నాగలక్ష్మి దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు,పసుపులేటి శ్రీనివాసరావు, ఖంభంపాటి పుల్లాచారి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ వేడుక

-హాజరైన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరావుకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు కీసరి శ్రీనివాసరెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, టేకులపల్లి ఇందిరమ్మ కమిటీ, కార్యకర్తలు, లబ్ధిదారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# విత్తన బిల్లు పై రైతు అభిప్రాయ సేకరణలో పాల్గొన్న తుమ్మల రాణా ప్రతాప్

వైరా రూరల్ (సూర్య న్యూస్):-



హైదరాబాద్లో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో శుక్రవారం రాష్ట్ర స్థాయిలో జరిగిన 2025 కేంద్ర ముసాయిదా విత్తన బిల్లు పై రైతు అభిప్రాయ సేకరణ లో ఖమ్మం జిల్లా నుండి రైతు నాయ కుడు నల్లమల వెంకటేశ్వరరావుతో కలిసి మండల పరిధిలోని వల్లా పురం గ్రామానికి చెందిన తుమ్మల రాణా ప్రతాప్ మంకెన రామకృష్ణ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే


కల్లూరు నవంబర్ 28 (సూర్య న్యూస్)



మున్సిపాలిటీ పరిధి శాంతినగర్ లో మాతిపోగు ఏసోబు యశోద దంపతుల కుమార్తె వివాహం జరగగా,ఈ వివాహ వేడుకలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు, శాంతినగర్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

### - మధిర మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు



మధిర, సూర్య మేజర్ న్యూస్:

ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మధిర మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు శుక్రవారం ఒక పత్రికల ప్రకటనలో తెలిపారు. ఏ పార్టీ వారైనా సరే ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా ప్రవర్తించినా, మభ్యపెట్టినా వారిపై కఠిన చర్యలు తప్పవ న్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించెందుకు అందరూ సహకరించాలని కోరారు. ప్రతీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమతులు లేకుండా సమావేశాలు, సభలు నిర్వహించరాదన్నారు. ఎవరైనా రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బును ఆధారాలు లేకుండా తీసుకెళ్తే సీజ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఎలక్షన్లో పోటీ చేసే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రాల కొరకు మీ సేవ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలి ఎలక్షన్లో పోటీ చేసే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రాల కొరకు మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసిన యెడల సరైన సమయంలో వారికి సర్టిఫికెట్ జారీ చేయబడును సాంకేతిక కారణాల వల్ల సర్టిఫికెట్ జారీ చేయడంలో ఆలస్యం అయినా ఎడల నామినేషన్ పత్రంలోని మూడవ భాగంలో కుల ధ్రువీకరణ కు సంబంధించి తాసిల్దార్ లేదా నాయక్ తాసిల్దార్ తో ధ్రువీకరణ చేయించుకోవాలని. నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు తాసిల్దార్ నాయక్ తాసిల్దార్లు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

## పీడిత కులాల మహాత్ముడు....జ్యోతిరావు పూలే



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

ఖమ్మం రూరల్అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తన జీవితాంతం కృషి చేసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కెవిపిఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో పూలే 135 వర్ధంతి వేడుకలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ...జ్యోతిబాపూలే జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని,ఈ దేశంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు అరేంపుల ఉప్పలయ్య,నాయకులు ఏపూరి వర కుమార్, మునిగంటి యాదగిరి,కృష్ణారావు,వడ్లమూడి మల్లయ్య,రామనాథం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం,బీఆర్ఎస్ మైత్రి.... పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

### - పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల,సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్పాలేరు నియోజకవర్గంలో సీపీఎం,బీఆర్ఎస్ పొత్తులో ఎన్నికలకు వెళుతుందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండలంలోని పోలేపల్లి గ్రామం వద్ద గల సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో సీపీఎం,బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ...ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి అధికార పార్టీకి ధీటుగా సమాధానం చెప్పాలని కార్యకర్తలకు సూచించారు.కార్యకర్తలు ఎటువంటి భేషజాలకు పోకుండా సోదర భావంతో మెలిగి ఓట్లు క్రాస్ అవ్వకుండా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఖమ్మం రూరల్ మండలంలోని 21 పంచాయతీ ల్లో 17 పంచాయతీల్లో బీఆర్ఎస్,నాలుగు పంచాయతీల్లో సీపీఎం పోటీ చేస్తుందని తెలిపారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెం,కాచిరాజు గూడెం,పొన్నెకల్లు, ఆరెకోడు గ్రామ పంచాయతీలల్లో సీపీఎం పోటీ చేస్తుందని,మిగిలిన 17 పంచాయతీల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుందని తెలిపారు.గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయం చేసుకొని అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ అనేక హామీలతో అధికారం చేపట్టి ప్రజలను నట్టేట్ట ముంచిందని విమర్శించారు.ఆరు గ్యారెంటీలని చెప్పి ఒక గ్యారెంటీ మాత్రమే ఫ్రీ బస్ అమలు చేశారని,మిగతా ఐదు గ్యారంటీల ఊసే లేదన్నారు.కార్యకర్తలంతా కాంగ్రెస్ వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సీపీఎం,బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపులకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్,మాజీ వైస్ ఎంపీపీ గుడిబోయిన దర్గయ్య,సీపీఎం నాయకులు నంద్ర ప్రసాద్, పీ.మోహన్ రావు,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,వడ్లమూడి నాగేశ్వరరావు,పీ.సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన ఏసీపీ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ని ను కల్లూరు ఏసిపి వసుందర యాదవ్ పరిశీలించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో పెనుబల్లి ముత్తగూడెం వద్ద సరిహద్దు చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఏసీపీ వసుందర, సిఐ ముత్తి లింగం, ఎస్ఐ వెంకటేష్ లు చెక్ పోస్టుని పరిశీలించి అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. చెక్ పోస్ట్ వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.

## కొనసాగుతున్న నామినేషన్లు

సూర్య ప్రతినిధి ఖమ్మం

జిల్లాలో పంచాయతీ ఎన్నికల కోలాహలం క్రమంగా ఊపందుకుంటుంది రెండో రోజు శుక్రవారం ఏడు మండలాల పరిధిలో ఒక మోస్తారు నుంచి భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి కొణిజర్ల 10 రఘునాథపాలెం 57 వైరా 28 బోనకల్లు 58 చింతకాని 85 మధిర 48 ఎర్రుపాలెం 39 చొప్పున సర్పంచి పదవులకు మొత్తం 325, అలాగే ఈ మండలాల్లో వార్డులకి మొత్తం 150 నామినేషన్లు దాఖలు అయ్యాయి

## హెల్మెట్ ధరించు... క్షేమంగా గమ్యానికి చేరుకో...

### - హెల్మెట్ వినియోగంపై అవగాహన

### - వీఎం బంజర ఎస్ ఐ కే. వెంకటేష్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....





బైక్ ప్రమాదాల్లో అధిక మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరుగుతున్నాయని వీఎం బంజర ఎస్ఐ కే. వెంకటేష్ అన్నారు. బియ్యం బంజర పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని అన్నారు. ప్రమా దాలు చెప్పి రావని ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందో తెలియదని వాహనదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు బైక్ పై ప్రయాణిస్తున్నప్పుడు మీకోసం మీ కుటుంబం ఎదురు చూస్తుందని గ్రహించాలని క్షేమంగా ఇంటికి చేరుకునేందుకు రోడ్డు ప్రయాణంలో భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం తప్పుతుందని వివరించారు. ప్రమాదం జరిగి మరణిస్తే మీ కుటుంబాలు రోడ్డున పడతాయని గ్రహించాలని దూరం తక్కువైనా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేసి గమ్యానికి చేరుకోవాలని వివరించారు. హెల్మెట్లేని ప్రయాణం నేరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఎం బంజర పోలీసు సిబ్బంది వాహనదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



స్థానిక రావి వీర వెంకయ్య భవనంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పూలే చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీనివాస్, అట్టడుగు వర్గాల అభ్యున్నతికై జీవితాంతం పోరాడిన మహెూన్నత సంస్కర్త జ్యోతిరావు పూలే భారత సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. కులవివక్ష నిర్మూలన, సమానత్వ స్థాపన కోసం పూలే చేపట్టిన ఉద్యమాలు దేశానికి దిక్సూచిలాంటివని ఆయన అన్నారు. సమాజ మార్పుకు చదువు ప్రధాన మార్గమని భావించిన పూలే, ప్రత్యేకించి అణగారిన వర్గాల బాలికల విద్యార్థి హక్కుల కోసం పాఠశాలలను స్థాపించటం ఆయన దూరదృష్టికి నిదర్శనమని గుర్తుచేశారు.పార్టీ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలిగిపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలేకి తొలి మహిళా గురువు స్థానాన్ని కల్పించిన విద్యోద్యమ నేతగా జ్యోతిరావు చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సమానత్వం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి ,కువ్వారపు లక్ష్మణ్ రావు, బెజవాడ లక్ష్మీనారాయణ ,అస్నావత్ కృష్ణ , బడే ,సంతోష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు జీవన సాఫల్య పురస్కారాన్ని బహుకరించిన భారత్ గౌరవ్ ఫౌండేషన్




ఖమ్మం (సూర్య బ్యూరో): తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల చంద్రశేఖర రావు సాధించి పెట్టడమే కాక తన పదేళ్ల పాలన లో హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ మార్గనిర్దేశనంలో ఐటీ, పురపాలక,పరిశ్రమల శాఖల మంత్రిగా కే.టీ.రామారావు అమెరికాలోని న్యూయార్క్,డల్లాస్, చికాగో లకు ధీటుగా హైదరాబాద్ నగరాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్న భారత్ గౌరవ్ ఫౌండేషన్ ఎంపీ రవిచంద్రకు జీవన సాఫల్య పురస్కారాన్ని బహుకరించింది.ఫౌండేషన్ 8వ వార్షిక పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్ హైటెక్ సిటీలోని అవాసా హెూటల్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నుంచి పురస్కారాన్ని అందుకున్న ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,కేసీఆర్ హయాంలో హైదరాబాద్ ఐటీ,ఫార్మా హబ్ గా రూపుదాల్చిందని...ఇక్కడ నుంచి ఎంతోమంది గొప్పగా ఎదిగి పలు దేశాలలో ఉన్నత పదవుల్లో అధిష్టించి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.మన దేశంలో యువతకు ఏ మాత్రం కొదవ లేదని,అపారమైన యువ సంపద ఉందని,40 ఏండ్ల వయస్సు లోబడి ఉన్న వాళ్లు కోట్ల మంది ఉండడాన్ని మొన్ననే ఖమ్మంలో సర్ధార్ పటేల్ "యూనిటీ రన్"సందర్భంగా గుర్తు చేశానన్నారు.యువతకు అవకాశాలు ఇస్తే,వారి శక్తియుక్తులను సద్వినియోగం చేసుకుంటే దేశం మరింత




గొప్పగా ప్రగతిపథాన పరుగులు పెడుతుందన్నారు.ఫౌండేషన్ నిర్వాహకులు సందేశ్ యాదవ్,ఆయన బృందం ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. రాజ్యసభ సభ్యుడిగా తాను విద్య, వైద్యారోగ్య రంగాల ఉన్నతికి, చిన్న,మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్,చిన్నజీయర్ స్వామి, ఒలింపిక్ ఛాంపియన్ సైనా నెహ్వాల్, ఐపీఎస్ అధికారి అంజనీకుమార్ తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు నిర్వాహకులు పుష్పగుచ్ఛమిచ్చి సాదర స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.



# కేసీఆర్ ఉద్యమ పోరాటం -తరతరాలకి స్ఫూర్తి

- మాజీ ఎంపీ నామ

-ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహెూన్నత ఘట్టం - దీక్ష దివస్ - మాజీ ఎంపీ నామ

-తెలంగాణ ఆవిర్భావానికి స్ఫూర్తి మూలం - కేసీఆర్ దీక్ష దివస్ - మాజీ ఎంపీ నామ

-తెలంగాణ బిల్లు కు తొలి ఓటు వేసే అదృష్టం నాకు దక్కింది - మాజీ ఎంపీ నామ



ఖమ్మం (సూర్య బ్యూరో): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన దీక్ష దివస్ ఉద్యమం ఈ తరం మాత్రమే కాదు, రాబోయే తరాలు కూడా స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని, ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహెూన్నత ఘట్టం దీక్ష దివస్ అని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో 29 నవంబర్ కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్, రాష్ట్ర ప్రజల కలల్ని నిజం చేసిన ప్రజా పోరాట దినంగా నిలిచిపోయిందన్నారు. దశాబ్దాలుగా అందని తెలంగాణ స్వప్నానికి కేసీఆర్ చూపిన అహింసాయుత పోరాట మార్గం తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేసిందన్నారు. నిరాహార దీక్షతో కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి పోరాటాన్ని ముందుకు నడిపారనే విషయాన్ని ఆయన మరోసారి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో రాత్రింబవళ్లు నాడు పోరాడిన తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు త్యాగాలు ఎన్నటికీ మరువలేమన్నారు. నేటి తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవ జీవనం అన్నీ ఉద్యమ ఫలితమేనని ఆయన అన్నారు. నేడు తెలంగాణను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని, గతంలో ఎలా పోరాడామో నేడు కూడా అదే స్ఫూర్తి కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. దీక్ష దినోత్సవం సందర్భంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఉద్యమ చరిత్రను గుర్తుచేసుకుని, ప్రజల మధ్యకు వెళ్లి దీక్ష ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. కేసీఆర్ స్ఫూర్తి, కేటీఆర్ నాయకత్వం, ఉద్యమ నాయకులు శ్రమ ఇవన్నీ కలిసి తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తాయని నామ విశ్వాసం వ్యక్తం చేశారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా ఆ బిల్లు పై తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పంచాయతీ ఎన్నికలపై ప్రజలకు అవగాహన: ఏసీపీ రూరల్





ఖమ్మం సూర్య మేజర్ న్యూస్

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసులకు సహకరించాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ముదిగొండ గ్రామ ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత పోలీసుల లక్ష్యమని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

# ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా - అర్డర్



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ సెంటర్ ను అదనపు డిసిపి (లా-అర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు. రఘునాథపాలెం, కోయచిలక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్లాస్టిక్ పై దాడులు





సూర్య ప్రతినిధి ఖమ్మం

నగరపాలక అధికారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్న, విక్రయిస్తున్న షాపులపై శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ రైడ్‌లో భాగంగా ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న షాపులకు భారీ జరిమానాలు విధించబడినవి.గాంధీ చౌక్ జెడ్పీ సెంటర్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన రైడ్‌లలో మొత్తం ?1,06,000/- జరిమానాలు విధించడం జరిగింది. 50 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సీజ్ చేయడం జరిగింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని వ్యాపారులకు చైతన్యం కల్పించబడింది.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ మాదాసు సాంబయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 29 నవంబర్ 2025




## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

12లో





## సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)**
డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ విశ్వవిద్యాలయంలో ని అన్ని విభాగాలను సంబంధిత శాఖల ఇంజనీరింగ్, రోడ్లు–భవనాలు, విద్యుత్, పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్య మంత్రి పర్యటనలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పనుల పురోగతి, భద్రతా చర్యలు, నిర్వహణ వంటి అంశాలపై అధికారుల నుండి వివరణలు కోరారు.కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినది అని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, పనులను మిగతా 8లో

## కారుకు అష్టమి అడ్డొచ్చింది

> స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు కారుకి అష్టమి అడ్డొచ్చింది. అష్టమి తిథినాడు ఏ పని చేసినా అష్ట కష్టాల పాలవు తామనే నానుడిని గుర్తు చేసుకుని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఎవరూ రెండవ రోజు నామినేషన్ లు దాఖలు చేయలేదు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభిం చిన మొదటి రోజు చర్ల మండల పరిధిలోని పెద్ద మిడిసిలేరు, ఆర్ కొత్తగూడెం గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులు నామినే షన్లు దాఖలు చేసారు కానీ రెండవ రోజు తిథి అష్టమి కావడంతో సెంటిమెంట్ పనిచేయదని భావించి ఆరోజు నామినేషన్ వేయ కుండా మరుసటి రోజుకు వాయిదా వేసుకున్నారు.

- కారు నామినేషన్లకు తిథి బ్రేక్
- గ్యాప్ లో గులాబీ అభ్యర్థులు హస్తం నేతలతో మంతనాలు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)**
కాగా గత పదేళ్లు గ్రామపంచాయతీలలో ఒక వెలుగు వెలిగిన బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రస్తుతం కొన్ని గ్రామపంచాయతీ లకు పోటీ చేసేందుకు అభ్యర్థులే కరువయ్యారు. చర్ల మేజర్ పంచాయతీకి కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ నుండే పోటీ చేస్తారు.అనుకున్న అభ్యర్థులు సైతం కాంగ్రెస్ నాయకులతో గత రెండు రోజులుగా మంతనాలు జరపుతుండ డంతో గులాబీ పార్టీ నాయకులు కొంత అయోమయ స్థితిలో ఉన్నారని చెప్పవచ్చు. విజయ కాలనీకి చెందిన యువ నాయకుడు, బస్టాండ్ ఏరియా, పద్మశాలి బజార్ లకు చెందిన ఇద్దరు ముఖ్య మహిళా నేతలు.....మొత్తం ముగ్గురు అభ్యర్థులలో ఒక్కరైనా చర్ల మేజర్ పంచాయతీకి సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తారు అనే ఊహాగానాలు వినిపించినప్పటికీ ఆ ముగ్గురు కాంగ్రెస్ నాయకులతో మంతనాలు జరుపుతుండడం కారు పార్టీని కలవరపరుస్తుంది




మిగతా 8లో

## భక్తులు మెచ్చేలా ముక్కోటి ఏర్పాట్లు ఉండాలి

- అధికారులు నిర్లక్ష్యం చేయవద్దు..
- ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలి...
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి...
- నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు...
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో డిసెంబర్ లో నిర్వహించబోయే ముక్కోటి ఏకాదశి, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు.శుక్రవారం భద్రాచలం విచ్చేసిన కలెక్టర్ డిసెంబర్ 29న, తెప్పోత్సవం 30న, ముక్కోటి ఏకాదశి జరుగుతున్న ఏర్పాట్లు భక్తులు నిచ్చేలాఉండాలని, అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని, సమయానికి పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదని అధికారులను ఆయన హెచ్చరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు భద్రాద్రి కి తరలి వస్తారని, భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగవద్దని సూచించారు. మిగతా 8లో



## వైద్యురాలి నిర్లక్ష్యంతో పసికందు మృతి

### శ్రీ విజయ నర్సింగ్ హోమ్‌లో దారుణం

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-**
పాల్వంచ పట్టణంలోని శ్రీ విజయ నర్సింగ్ హోమ్ లో చోటుచేసుకున్న దారుణ ఘటన కలకలం రేపింది. పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీ కుంజా భవాని (24) పట్ల ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు చూపిన అమానవీయ నిర్లక్ష్యం కారణంగా ఆమె బిడ్డ ప్రసవంలోనే మృతి చెందింది. మిగతా 10లో

సూర్య

## కారుకు అష్టమి అడ్డొచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

మేజర్ పంచాయతీ మినహా మిగిలిన 25 పంచాయతీలకు అభ్యర్థులను ఖరారు చేసినప్పటికీ కేవలం రెండు నామినేషన్లు మాత్రమే దాఖలు చేయడంతో బిఆర్ఎస్ శ్రేణులు కొంత అయోమయంలోనే ఉన్నారని తెలుస్తోంది.ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ నేతృత్వంలో మండల నాయకులు దొడ్డి తాతారావు, అజీజ్, కాకి అనిల్ లు నామినేషన్ వేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థుల్లో ధైర్యం నింపుతూ స్థానిక సమరంలో గెలుపు బాటలు వేసేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు.

## భక్తులు మెచ్చేలా ముక్కోటి ఏర్పాట్లు ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో ఉత్తర ద్వారం, కళ్యాణ మండపం, అధ్యయన వేదిక, క్యూ లైన్లు, భక్తుల కోసం సెక్టార్ వైజ్ ఏర్పాట్లు వంటి తదితర అంశాలపై దేవస్థానం అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. మిథిలా స్టేడియం ఉత్తర ద్వారం వైపు గా క్యూ లైన్ల ఏర్పాటు, త్రాగునీరు, వైద్య సేవలు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయలు కచ్చితంగా పూర్తిస్థాయిలో, చేయాలని సూచించారు. రెస్క్యూ టీమ్లు, అంబులెన్స్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ క్రమంలో ఉత్తర ద్వారం వద్ద బారికేడింగ్, క్యూ లైన్ కవర్లు, లైటింగ్, సీసీ కెమెరాలు, సమాచార ప్యానెల్స్, పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులు కలెక్టర్కు వివరించారు.. ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ ఏర్పాట్లు కీలకమని, పంచాయతీ, దేవస్థానం అధికారులు సమన్వయం తో విధులు నిర్వహించాలని ఆదేశించారు.అధికారుల నిర్లక్ష్య ధోరణి నా దృష్టికి వస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె. దామోదర్ రావు, ఇంజినీరింగ్ ఈఈ వి. రవీంద్రనాథ్, ఏఈఈలు శ్రవణ్ కుమార్, భవానీ, రామకృష్ణారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వేగవంతంగా పూర్తి చేయాలి.విశ్వ విద్యాలయం సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటడం, ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, శానిటేషన్ ఏర్పాట్లు పూర్తి చేసి, ముఖ్యమంత్రి పర్యటన నాటికి ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.పర్యటన రూట్మ్యాప్ తుది రూపు, ట్రాఫిక్ సర్దుబాట్లు, అగ్నిమాపక చర్యలు, వైద్య బృందాల నియామకం, వీఐపి ప్రోటోకాల్ అమలు, వంటి అంశాలపై కూడా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లో ఎక్స్ లెంట్ విద్యార్థుల ప్రతిభ

- రాష్ట్ర స్థాయి ఇన్ స్పైయిర్ కు విద్యార్థిని ఎంపిక

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

కొత్తగూడెంలోని సెంట్ మేరీ పాఠశాలల్ జిల్లాస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో మణుగూరు ఎక్స్ లెంట్ విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్టుల ప్రదర్శనలతో మెరిసారు. 53 వ రాజ్యస్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా ఎక్సలెంట్ విద్యార్థులు వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ రీసైకిలింగ్ ఆఫ్ ప్లాస్టిక్ సీనియర్ విభాగంలో 'ప్లాస్టిక్ రోడ్'కు సంబంధించిన ప్రాజెక్టును శ్రీహిల్ల యన్ విజ్వల్, యోగేష్ విద్యార్థులకు రెండవ స్థానం దక్కింది.మ్యాథ్స్ మోడలింగ్ జూనియర్ విభాగంలో పావన శ్రీ ,తమన్న, మీనాక్షి విద్యార్థినులకు 3వ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే రాష్ట్రస్థాయిలోని ఇన్స్పైయిర్ కు పదవ తరగతి విద్యార్థిని డి. దివిజ ఎంపికయ్యింది. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్





షరీఫ్, డైరెక్టర్స్ ఖాదర్, యాకూబ్ షరీఫ్ లు అభినందించారు. ఇలాగే భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## దీక్షా దివస్ ను జయప్రదం చేయండి

**-బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు రవి ప్రసాద్**

**మణుగూరు రూరల్, సూర్య )(మేజర్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు చేపట్టిన మహోత్తర కార్యక్రమమైన నవంబర్ 29 దీక్షా దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు భోశెట్టి రవి ప్రసాద్ కోరారు.బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగే కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ యువజన నాయకులు కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన : సీఐ నాగరాజు రెడ్డి



**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటైన నామినేషన్ కేంద్రాల్లో శాంతి భద్రతల పరంగా పోలీసులు ఏర్పాట్లు సమీక్షించారు. ఈ నెల 30వ తేదీ నుంచి మూడు రోజులపాటు సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ఉండనుండటంతో అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి శుక్రవారం ప్రాంతంలోని నామినేషన్ సెంటర్లను పరిశీలించారు.మండలంలోని మొత్తం 8 నామినేషన్ కేంద్రాలను ఎస్ఐ అఖిలతోపాటు సిబ్బందితో కలిసి సందర్శించి అవసరమైన సూచనలు చేశారు. కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు తగిన స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సిఐ నాగరాజు రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు, అభ్యర్థులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి)ను ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా డైయల్ 100 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి...

- రెండో దశలో మండలంలో ఎన్నికల నిర్వహణ..
- ఈనెల 30వ తేదీ నుండి నామినేషన్ల స్వీకరణ...
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి..
- ఎంపీడీవో కాపూరి మహాలక్ష్మి...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

రెండో విడతలో మండలంలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో కాపూరి మహాలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మండలంలో స్థానిక సంస్థ ఎన్నికలు రెండో విడత డిసెంబర్ 14వ తేదీ నిర్వహించడం జరుగుతుందని, మండల వ్యాప్తంగా 10 గ్రామ పంచాయతీలలో 16932 మంది జనాభాకు 98 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేశామన్నారు. 10 గ్రామపంచాయతీలు 98 వార్డు సభ్యులగాను ఈనెల 30వ తేదీ నుండి డిసెంబర్ 2 తేదీ వరకు నామినేషన్ స్వీకరణ జరుగుతుందన్నారు. అన్నపురెడ్డిపల్లి– తొట్టిపంపు– మర్రిగూడెం గ్రామపంచాయతీ వారు అన్నపురెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో, అబ్బుగూడెం– పెంట్లం– నరసాపురం పంచాయతీ వారు నరసాపురం పంచాయతీ కార్యాలయంలో, ఊటుపల్లి– భీమునిగూడెం– గుంపెన– పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ వారు పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు వేయాలన్నారు. నామినేషన్ల కార్యాలయాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరిస్తారన్నారు. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్లో వేసుకోవచ్చని, ఉప సవరణ రోజుకు ఒక నామినేషన్ మాత్రమే ఉండాలని, ఒకటి కంటే ఎక్కువ నామినేషన్ ఉంటే మొత్తాన్ని తిరస్కరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పనిసరిగా రిజర్వేషన్ ప్రకారం కుల సర్టిఫికెట్ లేకపోతే గెజిటెడ్ సంతకం చేపించాలన్నారు. అభ్యర్థులు ప్రత్యేకమైన బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన ఖర్చులన్నీ ఆ బ్యాంక్



అకౌంట్ నుంచి లావాదేవీలు నడపాలన్నారు. మండలంలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా వివిధ పార్టీ నాయకులు , ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ రాజ్ అధికారి షేక్ షాబ్బా, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సావిత్రి ఉన్నారు.

## అసాధారణ మేధాసంపన్నులు
# సర్దార్ వల్లభాయ్ పటేల్



**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**

భారత చరిత్రలో అసాధారణ మేధా సంపన్నులైన సర్దార్ వల్లభాయ్ పటేల్ 'భారత దేశ ఉక్కుమనిషి' ( ఐరన్ మాన్ ఆఫ్ ఇండియా ) గా ప్రసిద్ధి చెందారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్య నారాయణ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఇల్లందు లోని 'విజ్ఞాన్' విద్యాసంస్థ శుక్రవారం నిర్వహించిన అవగాహనా సమావేశం లో సూర్యనారాయణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ అచంచలమైన శక్తియుక్తులు, నాయకత్వానికి నిలువెత్తు రూపమని పేర్కొంటూ భారత జాతీయ కాంగ్రెస్ లో పటేల్ ప్రమేయం 1917 లో ప్రారంభం అయిందని, మహాత్మాగాంధీకి మిత్రుడయ్యారని అన్నారు. 1918 ఖేడా సత్యాగ్రహం, 1928 బార్డోలి సత్యాగ్రహం వంటి ఉద్యమాలకు నాయకత్వం వహించినందున ఆయనకు సర్దార్ అనే బిరుదు లభించిందని తెలిపారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించడం జాతీయ నాయకుడుగా తన స్థానాన్ని పటిష్టం చేసిందని అన్నారు. స్వతంత్రం తదుపరి అసాధారణ దౌత్యనైపుణ్యాలు ప్రదర్శించి 560 కి పైగా సంస్థానాలను భారత యూనియన్ లో విలీనం చేయటం లో కీలకపాత్ర పోషించారని, గుజరాత్ లోని నాడియాడ్ లో 1875 లో ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన పటేల్ ఉన్నతవిద్యకై ఇంగ్లాండ్ వెళ్లి న్యాయశాస్త్రం అభ్యసించారని 1913 లో దేశానికి తిరిగివచ్చి తదనంతరం జాతీయఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. భారతదేశపు మొదటి ఉపప్రధాని గా, హోంమంత్రి గా మొక్కవోని ధృడదీక్ష, ఉక్కు సంకల్పం తో జాతీయ ఐక్యత ప్రాదేశిక సమగ్రత కై కృషి చేసి దేశ చరిత్రలోనే ఒక ప్రత్యేక అధ్యాయం సొంతం చేసుకున్న సర్దార్ వల్లభాయ్ ప్రజా హృదయాల్లో చిరస్థాయి గా, చిర యశస్విగా నిలిచిపోయిన దిగ్గజం గా పేర్కొంటూ ఆయన ఆశయాల సాధన కై మనమంతా పాటుపడాలని కోరారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు భేష్

- మెజిస్ట్రేట్ రాజమల్లు, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి
- నిరాశ్రయులకు నేతాజీ యువజన సంఘం సాయం
- నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**

సమాజ హితం కోసం తపిస్తున్న నేతాజీ యువజన సంఘం సేవలు భేష్ అని కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు.శుక్రవారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో పాల్వంచలోని పెద్దమ్మతల్లి దేవాలయం, సి కాలనీ గేట్, పాల్వంచ బస్టాండ్, తదితర ప్రాంతాలలోని నిరాశ్రయులకు రగ్గులు, బ్రెడ్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా ప్రతి ఏటా చలి కాలంలో రోడ్డు పక్కన ఉంటున్న నిరాశ్రయులు, అభాగ్యులకు నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు.నేతాజీ యువజన సంఘం అందిస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత సేవా భావం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యువత తమ పరిసర ప్రాంతంలోని అభాగ్యులకు తమ సహాయాన్ని అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, నేతాజీ యువజన సంఘం సభ్యులు ఏవి రాఘవులు, అబ్దుల్ రజాక్, జిల్లేపల్లి స్టాలిన్, సయ్యద్ అక్బర్, ఎండి బాబర్, ఓం ప్రకాష్,ముగిది శ్రీరామ్, ఏం సంతోష్, చిమ్మి నాయుడు, దుర్గాప్రసాద్, ఏరువా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వరావు తెలిపారు. శుక్రవారం ఆయన పాఠశాలల ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించి మా ట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో 2025 26 సంవత్సరానికి గాను నిర్వహించిన ఎగ్జిబిటెడ్ లో ఆరోగ్య పరిశుభ్రత అంశంలో మన ఆరోగ్యం మన చేతుల్లోనే ప్రాజెక్టులో భాగంగా మునగ చెట్టు ఆకులతో 25 రకాలుగా ఆహార పదార్థాలు తయారుచేసి ప్రదర్శించినందుకు గాను జిల్లా స్థాయిలో విశ్వతేజ 9వ తరగతి (ఇంగ్లీష్) విద్యార్థి రెండవ బహుమతి గెలుపొందారు. బహుమతిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ చేతుల మీదగా అందుకున్నారు. అదేవిధంగా ఈఎల్టిఏ టాలెంట్ టెస్ట్ లో సీనియర్ విభాగంలో విశ్వతేజ జూనియర్ విభాగంలో పవన్ కళ్యాణ్ మండల స్థాయిలో మొదటి బహుమతి అందుకున్నారు. డిబేట్ విభాగంలో బి రామ్ చరణ్ మొదటి బహుమతి సాధించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విజయ్ కుమార్ రాష్ట్రస్థాయి కి ఎంపిక య్యారన్నారు. పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు విద్యార్థులను ఉపాధ్యాయుల బృందాన్ని ప్రధానోపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జవహర్ బాబు , బి రామ్ కుమార్, ఈ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కృష్ణ, ఉన్నారు.

## భద్రాచలంలో ప్రశాంతంగా కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

**భద్రాచలం ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాచలంలో గ్రామ పంచాయితీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది... గురువారం నుండి ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియ శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిం ది.. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానానికి ఇద్దరు నామినేషన్లు దాఖలు కాగా...20 వార్డుల కు గాను 28 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు అయ్యాయి... అభ్యర్థులు ఉదయం నుంచి అవసరమైన పత్రాలతో నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి నామినేషన్లు పరిశీలించి అర్హులైన అభ్యర్థుల నుండి నామినేషన్ ఆమోదించారు.ప్రజలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ స్వీకరణ చేపట్టినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## రెండోరోజు నామినేషన్లు



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణాలో పంచాయతీ ఎన్నికల హడావుడి మొదలైంది. తొలిరోజు మణుగూరులో సర్పంచ్ స్థానాలకు తొమ్మిది, ఇరవై మూడు వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలయ్యాయి.అలాగే పినపాక మండలంలో పదిహేను సర్పంచ్ స్థానాలకు..పంతొమ్మిది వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలు కాగా..రెండో రోజు మణుగూరులో 14 సర్పంచ్ స్థానాలకు,72 వార్డు మెంబర్ల కోసం నామినేషన్లు దాఖలు కాగా..పినపాక మండలంలో సర్పంచ్ స్థానాలకు 21,వార్డు మెంబర్ల కోసం 123 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# స్థానిక ఎన్నికలకు సిపిఎం సిద్ధం

- నీతి,నిజాయతి కలిగిన అభ్యర్థులకే పట్టం కట్టండి




**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం సిద్ధంగా ఉన్నదని మెజారిటీ గ్రామపంచాయతీ లో సిపిఎం పోటీ చేయనున్నామని, ఓటర్లు సుపరిపాలన నీతి నిజాయతి కల్గిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు పిలుపునిచ్చారు.పార్టీ మండల కమిటీ సమావేశం ఏలూరి భవన్ లో పార్టీ మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సంయుక్త సమావేశం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో రాబోయే స్థానిక ఎన్నికల్లో సిపిఎం మెజారిటీ గ్రామ పంచాయతిలో సర్పంచ్, వార్డులో అభ్యర్థులను బరిలో నిలుపుతున్నామని సిపిఎం అభ్యర్థులను అందరించాలని కోరారు. గతంలో గ్రామ పంచాయతి అభివృద్ధికి హామీలు ఇచ్చి నిలబెట్టుకొని పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ లో పాలన అస్తవ్యస్తంగా తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకో లేదని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి యూరియా సమస్య తో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరు గ్యారంటీలు అమలు లో లోపాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికల్లో కలిసోచ్చే వామపక్ష,లౌకిక పార్టీలను కలుపుకొని వెళ్తామని మతతత్వ బీజేపీ పార్టీని ఓడిస్తామని అన్నారు. గ్రామపంచాయతీలను బలోపేతం చేయడం కోసం ఓటర్లు కృషి చేయాలనీ స్వచ్ఛమైన పాలనకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సుల్తానా, సంధ్య, మాదారపు వెంకటేశ్వర్లు, ఖాదర్,లక్ష్మి, సర్వన్, వెంకటమ్మ, వెంకటమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

- భద్రాచలం అసిస్టెంట్ సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్...

**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )**

సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రజలకు తెలియజేశారు.భద్రాచలం పట్టణానికి చెందిన ఓ వ్యక్తి కి గత మూడు నెలల క్రితం ఫేస్‌బుక్‌లో ఒక మహిళ పరిచయమైంది.. ఆమె ఫైన ల్ టో గ్లోబల్. కం లింక్‌లో వ్యాపారం చేస్తున్నానని అధిక లాభాలు ఆర్జిస్తున్నానని చెప్పి అతన్ని మోసం చేసింది..ఆమె తాను వ్యాపారం చేసిన లింక్‌లో తనను కూడా వ్యాపారం చేయమని కోరింది. దీనికి ప్రతిస్పందనగా, అతను మొదట ఆమె చెప్పిన లింక్‌లో రూ. 50,000 వ్యాపారం చేయగా, అతనికి దాదాపు రూ. 15,000 లాభం చూపించారు. ఆ విధంగా, మీరు పెద్ద మొత్తంలో చేస్తే, తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు అని చెప్పి అతనితో పలు దఫాలుగా రూ. 32 లక్షలు పెట్టుబడి పెట్టించి అతన్ని మోసం చేసింది. కొన్ని రోజుల తర్వాత, అతని ట్రేడింగ్ ఖాతాలో రూ. 2,40,80,760 ఉన్నయని ఆమె అతనికి చూపించింది.. అతను విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించినప్పుడు, ఆ డబ్బును తన ఖాతాకు పంపాలనుకుంటే, ముందుగా దానిని భారతీయ కరెన్సీలోకి మార్చుకోవాలని, ప్రాసెసింగ్ ఛార్జీలు పన్నులు కలిపి రూ. 1,16,79,000 ఖర్చవుతుందని చెప్పింది. ఆమె చెప్పిన ఖాతా నంబర్లకు అతను అనేక దశల్లో మొత్తం రూ. 1,48,79,000 పంపాడు. తరువాత, అతను తనకు అందవలసిన డబ్బు గురించి అడిగినప్పుడు, ఆమె అతనికి స్పందించలేదు, కాబట్టి అతను మోసపోయానని గ్రహించి వెంటనే 1930 సైబర్ క్రైమ్ కు కాల్ చేసి ఈ సంఘటన గురించి చెప్పాడు. వెంటనే, సైబర్ క్రైమ్ బృందం అతను పంపిన వివిధ ఖాతాల నుండి సుమారు రూ. 7,58,000 ని నిలిపివేసింది. అతను పోలీసులను లేదా సైబర్ క్రైమ్ బృందాన్ని ముందుగానే సంప్రదించి ఉంటే, అంతకంటే ఎక్కువ మొత్తంలో డబ్బు నిలిపివేసి ఉండేది. తరువాత, నవంబర్ 27న,అతను భద్రాచలం పోలీస్ లకు ఈ విషయంపై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న భద్రాచలం పట్టణ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.. అనంతరం, భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్.. మాట్లాడుతు గతంలో భద్రాచలం పట్టణంలో సైబర్ నేరాలకు సంబంధించిన కొన్ని కేసులు నమోదు అయ్యాయని, సైబర్ నేరగాళ్ల విషయంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా ఏదో ఒక సైబర్ నేరములు ఇరుక్కుంటున్నారని అన్నారు.. రోజురోజుకు సమాజంలో కొన్ని రకాల సైబలు నేరాలు పెరుగుతూ పోతున్నాయని,బెట్టింగ్ యాప్‌లు,ఆన్‌లైన్ ట్రేడింగ్/షేర్ మార్కెట్‌లు లోన్ యాప్‌లు డిజిటల్ అరెస్ట్ నకిలీ యాప్‌లు, కేవైసీ అప్‌డేట్‌లు, క్రెడిట్ కార్డ్, ఏపీకే ఫైల్ , ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ హ్యాకింగ్ యాప్ ల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు..పెట్టుబడి పెట్టే ముందు వొకటికి రెండుసార్లు ఆలోచించండి. పెట్టుబడి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి.వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపులలో తెలియని వ్యక్తులు పోస్ట్ చేసే స్క్రీన్‌షాట్‌లు ప్రకటనలకు మోసపోకండి.. కొన్ని రోజుల్లోనే డబ్బు రెట్టింపు అవుతుందని చెప్పిన అంటేనే ఆశకు పోయి మోసపోవద్దని,డబ్బు సులభంగా వస్తే, దాని వెనుక మోసం ఉందని గ్రహించాలని ఆయన పేర్కొన్నారు..ఫేస్‌బుక్, వాట్సాప్ ఇతర సోషల్ మీడియాలో నకిలీ స్నేహితులను గుర్తించి వారి నుండి దూరంగా ఉండాలని, అధికారిక యాప్ ద్వారా మాత్రమే బ్యాంకింగ్ చేయండి కేవైసీ ఆధార్ అప్‌డేట్



కోసం పంపిన ఏపీకే ఫైల్‌లపై క్లిక్ చేయవద్దు – సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.. అధికారిక యాప్ ద్వారా మాత్రమే బ్యాంకింగ్ చేయండి. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌అ రెస్టును నివారించడానికి ఏ పోలీసు అధికారి మిమ్మల్ని ఆన్‌లైన్‌లో డబ్బు చెల్లించమని అడగరు అది గమనించాలని,ఇది డిజిటల్ అరెస్ట్ స్కామ్ లో మాత్రమే అలా జరుగుతాయని, మీకు అలాంటి కాల్స్ వచ్చినప్పుడు, చింతించకండి, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్/సైబర్ క్రైమ్. జి ఒ వి.ఇన్లో ఫిర్యాదు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు...




## బాలికల కళాశాలలో గ్యాస్ వాడకం పై అవగాహన సదస్సు..

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-**
గ్యాస్ వాడకం పై పాల్వంచ లోగల తెలంగాణా మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు పౌరసరఫరాల సంస్థ నవభారత్ హెచ్ పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ, నరేష్, మెకానిక్ ప్రకాశ్ మరియు డెలివరీ బాయ్స్ తో కలిసి గ్యాస్ వాడకం లో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహనా కల్పించారు. ఒకవేళ ఏమైనా అనుకోని ప్రమాదాలు జరిగితే పాటించాల్సిన చర్యలు వివరించారు.ఈ కార్య క్రమం లో కళాశాల ప్రిన్సిపల్ బీపాషా, రాధ, సుమలత, వీనస, శ్రీవాణి, పార్వతి, వార్డెన్ అస్మా మరియు హెడ్ కుక్ లు పాల్గొన్నారు...

## పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)**

హెడ్ కానిస్టేబుళ్ళుగా పదోన్నతిని పొంది జిల్లాకు కేటాయించబడిన 14 మంది అధికారులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు.1998 బ్యాచ్లో కానిస్టేబుళ్ళుగా భర్తీ అయ్యి ఇటీవల పదోన్నతి పొంది ఖమ్మం జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీపై రిపోర్ట్ చేసిన 14 మంది హెడ్ కానిస్టేబుల్ అధికారులను ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు తమ బాధ్యతలను మరింతగా పెంచుతాయని అన్నారు.విధుల నిర్వహణలో క్రమశిక్షణ,నిబద్ధతతో వ్యవహరించే వారికి ఎప్పటికైనా పోలీస్ శాఖలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఉన్నతాధికారుల సూచనలను పాటిస్తూ తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని వారికి సూచించారు.జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో ఉన్న ఖాళీలను పరిశీలించి,వారు పెట్టుకున్న అర్జీల ప్రకారం పోస్టింగులను కల్పిస్తామని తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో సమీష్టంగా పని చేయాలి

- సర్పంచ్ లుగా బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి
- మాజీ మంత్రి వనమా...

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో సమీష్టంగా పనిచేసి సర్పంచ్ లుగా బీఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని గ్రామపంచాయతీ ఎన్నికల బి.ఆర్.ఎస్ పార్టీ ఇన్చార్జి వనమా వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. శుక్రవారం వనమా స్వగృహంలో కొత్తగూడెం నియోజకవర్గంలో గ్రామస్థాయి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కీలక సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఏకపక్ష నిర్ణయాలతో అభ్యర్థులను నిర్ణయించారనీ అందరి అభిప్రాయాలు కాండేట్స్ ని సెలెక్ట్



చేసుకోవాలన్నారు. విభేదాలు విడరాని సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల అబద్ధాపు వెంటనే ఖండించాలన్నారు. బి.ఆర్.ఎస్ హయాంలో అభివృద్ధి ఆధారంగా ప్రభావం– పనులే బలంగా ముందుకు పోనివ్వాలన్నారు. చివరి రక్తం బొట్టు వరకు రాజకీయాలు "వనమా" కుటుంబం ఉంటుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో వనమా కుటుంబం ఉంటుంది కె.సి.ఆర్ –కె.టీ.ఆర్ నాయకత్వంలో ముందుకు పోదామన్నారు.5 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గానికి సుందరవందంగా తీర్చిదిద్దా నన్నారు. సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు భూక్య సోనా, బాదావత్ శాంతి, సరస్వతి, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బి.ఆర్.ఎస్ కనగాలా బాలకృష్ణ, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ భాష, బి.ఆర్.ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, నియోజకవర్గాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ బిఆర్ఎస్ కేడర్ కు దిశానిర్దేశం

- సమావేశం నిర్వహించిన సత్యనారాయణ,గిరిబాబు
- సర్పంచ్,వార్డు అభ్యర్థుల జాబితాపై గ్రామాల్లో చర్చించాలని సూచన

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

సర్పంచ్ ఎన్నికలు సమీపుస్తున్న తరుణంలో జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ కేడర్ కు జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ,వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు దిశా నిర్దేశం చేసారు.శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో గ్రామాల వారీగా నాయకులతొ చర్చించారు.గ్రామ పంచాయతీస్థాయిలో నాయకులు సమావేశాలు నిర్వహించుకుని చర్చించి సర్పంచ్,వార్డు అభ్యర్థులుగా నిలిచే వ్యక్తుల జాబితా నివేదికను సిద్ధం చెయ్యాలని సూచించారు.మండల పార్టీ ఆధ్వర్యంలో సమిష్టిగా చర్చించిన అనంతరం తుది పోటీలో నిలిచే వ్యక్తులను ఖరారు చేయడం జరుగుతుందని వివరించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో ఎన్నికల్లో నిలిచే సర్పంచ్,వార్డు సభ్యుల గెలుపు కొరకు పార్టీ నాయకులు,కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి,మాజీ వైస్ ఎంపీపీ కొడెం సీతకుమారి, హరిలాల్,యదలపల్లి వీరభద్రం, యల్లంకి సత్యనారాయణ(వైఎస్),పార్యకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సభ

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**

భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు, మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 135 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సృజన్, నాయకులు ఉమామహేష్, రాజ్ కమల్, రాజేష్, వాసు, బట్టు వినోద్, మమత, కళ్యాణి, వసంత, వందన, సబితా లతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామ న్నారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ముందంజ వేయడానికి మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. పూలే దంపతులు భారత సామాజిక–సాంస్కృతిక పునరుజ్జీవనా నికి శిల్పులని, వారి స్ఫూర్తితో విద్యార్థులు విద్యలో రాణిస్తూ, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన పిలుపుని చ్చారు. సామాజిక వివక్షతపై వారి పోరాటాన్ని గుర్తు చేసి వారు సామాజిక విప్లవ పితామహుడని వారి బాటలోనే బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి నాయకర్, భారత దేశ చరిత్రలో రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్, నారాయణ గురు లాంటి యోధులు ఉద్యమాలు నిర్వహించి సామాజిక మార్పు కోసం బాటలు వేశారని గుర్తు చేశారు. ఆ మహనీయుల స్ఫూర్తితో మనం స్వేచ్ఛ, స్వతంత్రం, సమానత్వం అనుభవిస్తున్నా మని కొనియాడారు.





## గ్రామాల్లో స్థానిక ఎన్నికల హడావుడి మొదలు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**

మూడో విడతగా టేకులపల్లి మండలం నందు గ్రామ పంచాయతీ ఎన్నికలు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ గ్రామ పంచాయతీ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహిం చారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, రాం పురం, ప్రగళ్లపాడు, కొత్త తండా (పి) పంచాయతీ లో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావే శంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాలలో గెలిపించు కొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి. అభ్యర్థులను గ్రామ ప్రజల, స్థానిక కార్యకర్తలు, నాయకుల సమక్షంలో ఎంపిక చేయడం జరుగు తుంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముంద డుగులు వేస్తుంది. ఇందిరమ్మ ఇళ్ళు,ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇలా మారన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల షెడ్యూల్లో బీసీలకు అన్యాయం

**బీసీ సంఘం కన్వీనర్, లక్కినేని సురేందర్**

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**



రాష్ట్ర కమిషన్ విడుదల చేసిన స్థానిక ఎన్నికల షెడ్యూల్ లో జనరల్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని టేకులపల్లి మండలం బీసీ సంఘం కన్వీనర్ లక్కినేని సురేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి వద్ద అత్యవసరంగా ఏర్పాటుచేసిన బీసీ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ టేకులపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయ తీలలో జనరల్, వార్డులను ఎస్టీలకు, ఎస్టీ వార్డులను జనరల్ అభ్యర్థులకు కేటాయించా రాని అన్నారు. అంతేకాక జనరల్ స్థానాలు కావడం వలన ఎస్టీలు కూడా ఆ వార్డులకు పోటీ చేసే అవకాశం ఉన్నందున జనరల్ అభ్యర్థులు పోటీ చేసిన గెలిచే అవకాశం లేదని వాపోయారు. ఈ పరిస్థితిని అర్థం చేసుకుని జనరల్ అభ్యర్థులకు న్యాయం చేసేందుకు అన్ని పార్టీల అగ్ర నాయకులు ఆలోచించాలని కోరారు. జనరల్ స్థానాలలో జనరల్ అభ్యర్థు లను ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలని ఆయన కోరారు.

**నేడే బీసీ సంఘం సమావేశం :**

శనివారం నాడు ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి వద్ద బీసీ సంఘం, మైనార్టీ ,ఓసి సంఘాల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల గురించి అన్ని కుల సంఘాల నాయకులతో చర్చించి తదుపరి కార్య చరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావే శంలో నర్సింగ్ లక్ష్మయ్య తవుడోజు బిక్షమయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, సింగం చినరాజేశ్వర రావు, మావు నూరి రమేష్, మావునూరి రాజు, ఆరెళ్ళ రాజు కే సురేష్ చిర్ర వెంకటయ్య, మెంతెన ప్రభాకర్ ,మంతెన సంజీవరావు, నెల్లూరి ప్రకాష్, ఆమెడ రేణుక ,కరదుల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## చర్ల ఆసుపత్రి సేవలు అభినందనీయం

- ఏజెన్సీ ప్రాంతాల్లో టీవీవీపీ ఆసుపత్రులలో అద్భుతమైన సేవలు
- జిల్లా ఆసుపత్రుల సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
- హెల్త్ సెక్రటరీ ఆదేశాల మేరకు జిల్లాకి వచ్చి ప్రత్యేకంగా అభినందించిన టీవీవీపీ కమీషనర్ అజయ్ కుమార్

**చర్ల, సూర్య(మేజర్ న్యూస్)**



ఏజెన్సీ ప్రాంతమైనప్పటికీ భద్రాద్రి జిల్లా లో ని టీవీవీపీ ఆసుపత్రులలో అద్భుతమైన సేవలు అందుతున్నాయని , జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం తో డీ సీ హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ,వివిధ ఆసుపత్రి సూపరింటెండెంట్ లు వారి సిబ్బంది చాలా కష్టపడి పనిచేస్తూ జిల్లా కి రాష్ట్ర స్థాయిలో గొప్ప పేరు తెస్తున్నారని, ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని టీవీవీపీ కమీషనర్ డాక్టర్ అజయ కుమార్ తెలిపారు. ఇటీవల చర్ల ఆసుపత్రి లో రెండు కిష్టమైన రోగులకు ఎంతో నేర్పుగా వైద్యం అందించి కోన ఊపిరి తో ఉన్న నెలలు నిండని కవల పిల్లలు ఉన్న గర్భిణి ని నార్మల్ డెలివరీ చేసి తల్లి తో పాటు 1.1కెజి బరువుతో పుట్టిన ఇద్దరు ఆడ శిశువులను కాపాడి అలాగే కిడ్నీ,కాలేయం, ఊపిరి తిత్తులు సరిగా పనిచేయక నలభై వేల తెల్ల రక్త కణాలు ఉండి కోన ఊపిరి తో ఉన్న ఒక డెబ్బై ఏళ్ల వృద్ధుడిని నాణ్యమైన వైద్యం అందించి కాపాడిన విషయం పలు జాతీయ వార్త పత్రికల్లో వచ్చిన సందర్భం లో మారుమూల ప్రాంతాల్లో సైతం అందుతున్న మెరుగైన వైద్య సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు చర్ల సిబ్బంది ని అభి నందిస్తూ తన సందేశం తెలపవాల్సినదిగా ఆదేశించగా టీవీవీపీ కమీష నర్ డాక్టర్ అజయ్ కుమార్ ప్రత్యేకంగా భద్రాద్రి జిల్లా చేరుకుని జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన సేవలకు కారణమైన వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తో కలిసి పాల్వంచ లో గురువారం రాత్రి జరిగిన అభినందన కార్యక్రమంలో జ్ఞాపికలు అందజేసి హర్షం వ్యక్తంచేశారు.జి ల్లాలో చర్ల తో పాటు మణుగూరు ,అశ్వారావుపేట,ఇల్లందు ,భద్రాచలం ఆసుపత్రుల్లో సైతం అద్భుతమైన వైద్య సేవలు అందుతున్నాయని డెలివరీ సంఖ్య బాగా పెరిగిందని, స్పెషలిస్ట్ వైద్యుల సేవలు జిల్లా నలుమూలల అందుబాటులో ఉండడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఇటీవల వచ్చిన కేంద్ర బృందం సైతం ఇదే అభిప్రాయం వ్యక్తంచే సిందని చెప్పారు.ఏ జిల్లాలో ఈ స్థాయిలో సేవలు లేవని ఆ ఘనత భద్రాద్రి జిల్లాలో ఆసుపత్రులకే దక్కిందని అందుకు జిల్లా కలెక్టర్ అందిస్తున్న ప్రోత్సాహం, మద్దతు చాలా కీలకమని ఆయన వేదిక పై ఉన్న కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చర్ల



లాంటి ప్రాంతాల్లో అమోఘ మైన వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇతర ప్రాంతాల్లో సైతం మంచి సేవలు అందిస్తున్న రని తనికి ప్రజల నుండి ప్రజాప్రతినిధుల నుండి గొప్ప ఫీడబాక్ ఉందని తెలిపారు. ఆసుప త్రుల అవసరాలకి నన్ను ఎప్పుడైనా సంప్రదించవచ్చని ఆయన సిబ్బందిని సూచించారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన సేవలు ఏజెన్సీ ప్రజలకు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తో పాటు డి సి ఎచ్ ఎస్ డాక్టర్ రవి బాబు,జిల్లాలోని వివిధ ఆసుపత్రుల సూపరింటెండ్లు, వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


సూర్య

# పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)**



జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఓటర్లను నగదు,మద్యం మరియు ఇతర వస్తువులతో ప్రలోభ పెట్టే వారిపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద కేసులు నమోదు చేసి,చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు.నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ర్యాలీలు,సభలు మరియు ఇతర ప్రచార కార్యక్రమాలకు సంభందించి ప్రజాప్రతినిధులు,అభ్యర్థులు కచ్చితంగా సంభంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలను గమనిస్తూ ఉండాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా నిత్యం ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని కోరారు.వర్టికల్స్ వారీగా పోలీసు అధికారులు,సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాలతో రోడ్లపై సంచరిస్తూ నేరాల నిరోధనకు కృషి చేయాలన్నారు.

## వైద్యురాలి నిర్లక్ష్యంతో
# పసికందు మృతి

### శ్రీ విజయ నర్సింగ్ హోమ్ లో దారుణం

**సమయానికి అందుబాటులో లేని డాక్టర్**

కుంజా భవాని ని పురిటి నొప్పులతో ఆసుపత్రికి తీసుకొచ్చినప్పటికీ, సమయానికి డాక్టర్ అందుబాటులో లేకపోవడం తీవ్ర అలసత్వానికి దారితీసింది. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సకాలంలో వైద్య సేవలు అందక, ప్రసవ సమయంలో బిడ్డ చనిపోయినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు.

**ఫీజు కడితేనే డిశ్చార్జ్... మానవత్వం మరిచిన యాజమాన్యం**

బిడ్డ మృతితో శోకసంద్రంలో ఉన్న బాధితురాలి కుటుంబాన్ని ఓదార్చాల్సింది పోయి, ఆసుపత్రి యాజమాన్యం మరింత అమానవీయంగా వ్యవహరించింది. ఆసుపత్రి ఫీజు పూర్తిగా చెల్లిస్తేనే రోగిని డిశ్చార్జ్ చేస్తామంటూ పట్టుబట్టడంతో పరి స్థితి ఉద్రిక్తంగా మారింది.యాజమాన్యం మానవత్వం లేకుండా వ్యవహరించడం పట్ల ఆగ్రహించిన బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. నిర్లక్ష్యం కారణంగానే బిడ్డ చనిపోయిందని, దీనికి ఆసుపత్రి యాజమాన్యమే బాధ్యత వహించాలని వారు డి మాండ్ చేశారు.వైద్యులు, ఆసు పత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి ఐటీడీఏ ప్రత్యేక చర్యలు

**- ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్**

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)**



మారుమూల ప్రాంతాలలో నివసించే (పివిటిజి) కొండరెడ్ల కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకొని రావడానికి ఐటీడీఏ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం దమ్మపేట మండలం పూసుకుంట గ్రామాన్ని ఆయన సందర్శించి కొండ రెడ్ల కుటుంబాలకు సరఫరా చేసిన సోలార్ లైట్లను, ఆయిల్ ఫామ్ క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి కావాల్సిన అన్ని వనరులు సమకూరుస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొండ రెడ్ల కుటుంబాలకు జీవనోపాధి కోసం ఐటీడీఏ ద్వారా అందిస్తున్న అన్ని వనరులను కొండరెడ్ల గిరిజన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఆయిల్ ఫామ్ మొక్కలను జాగ్రత్తగా పెంచుకోవాలని, అందులో అంతర్ పంటలుగా కూరగాయలు, పండ్లు, ఫలాలకు సంబంధించిన పంటలు వేసుకుని జీవనాధారం పెంపొందించుకోవాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా 6 ట్రాన్స్ఫర్మర్లు కాలిపోయినందున వాటిని త్వరలో నిర్మాణం చేపడతామని, ఇద్దరు రైతులకు అందవలసిన మోటార్లు రేపటిలోగా అందిస్తామని, పెండింగ్ లో ఉన్న రైతులకు డ్రిప్పును అమర్చే ప్రక్రియ సోమవారం నాటికి పూర్తి చేస్తామన్నారు. అనంతరం పూసుకుంట గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను సందర్శించి గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు క్రమ పద్ధతిలో నేర్పించాలని అన్నారు. అనంతరం పిల్లల చేత బోర్డుపై అక్షరమాల, వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లల అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కానీ కొందరు పిల్లలు ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, ముఖ్యంగా చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీ ఓ పవర్ వేణు, ఇతర శాఖల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికల్లో
# సమీష్టంగా పని చేయాలి

- సర్పంచ్ లుగా బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి
- మాజీ మంత్రి వనమా...

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో సమీష్టంగా పనిచేసి సర్పంచ్ లుగా బీఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని గ్రామపంచాయతీ ఎన్నికల బి.ఆర్.ఎస్ పార్టీ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం వనమా స్వగృహంలో కొత్తగూడెం నియోజకవర్గంలో గ్రామస్థాయి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కీలక సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఏకపక్ష నిర్ణయాలతో అభ్యర్థులను నిర్ణయించారనీ అందరి అభిప్రాయాలు కాండేట్స్ ని సెలెక్ట్ చేసుకోవాలన్నారు. విభేదాలు విడరాని సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల అబద్ధాపు వెంటనే ఖండించాలన్నారు. బి.ఆర్.ఎస్ హయాంలో అభివృద్ధి ఆధారంగా ప్రభావం– పనులే బలంగా ముందుకు పోనివ్వాలన్నారు. చివరి రక్తం బొట్టు వరకు రాజకీయాలు "వనమా" కుటుంబం ఉంటుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో వనమా కుటుంబం ఉంటుంది కె.సి.ఆర్ –కె.టీ.ఆర్ నాయకత్వంలో ముందుకు పోదామన్నారు.5 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గానికి సుందరవందంగా తీర్చిదిద్దా నన్నారు. సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు భూక్య సోనా, బాదావత్ శాంతి, సరస్వతి, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బి.ఆర్.ఎస్ కనగాలా బాలకృష్ణ, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ భాష, బి.ఆర్.ఎస్ మండల మ హిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, నియోజకవర్గాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భద్రాచలం బయలుదేరిన టేకులపల్లి అయ్యప్ప స్వాములు

**-స్వామియే శరణమయ్యప్ప అంటూ పాదయాత్ర**

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



భద్రాచలం కు పాదయాత్రగా బయలుదేరిన పదిమంది అయ్యప్ప స్వాములు టేకులపల్లి మండలం శ్రీ సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్(తూర్పు) గుడి నుండి గుండా నరసింహారావు గురుస్వామి ఆధ్వర్యంలో పీఠమునందు అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో బయలుదేరి ఆ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు పొందడానికి బయలుదేరారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ పాదయాత్రగా బయలుదేరిన స్వాములు.మూతి ప్రసాద్. దారాత్ రాజేష్. జోగా ప్రణయ. జోగా పాయి. బోడ జంపన్న. ఇస్లావత్ యశ్వంత్. కిరణ్ స్వామి.భూక్య గణేష్. మౌర్య చంటి.లు పాల్గొన్నారు.



## పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)**

హెడ్ కానిస్టేబుళ్ళుగా పదోన్నతిని పొంది జిల్లాకు కేటాయించబడిన 14 మంది అధికారులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు.1998 బ్యాచ్లో కానిస్టేబుళ్ళుగా భర్తీ అయ్యి ఇటీవల పదోన్నతి పొంది ఖమ్మం జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీపై రిపోర్ట్ చేసిన 14 మంది హెడ్ కానిస్టేబుల్ అధికారులను ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు తమ బాధ్యతలను మరింతగా పెంచుతాయని అన్నారు.విధుల నిర్వహణలో క్రమశిక్షణ,నిబద్ధతతో వ్యవహరించే వారికి ఎప్పటికైనా పోలీస్ శాఖలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఉన్నతాధికారుల సూచనలను పాటిస్తూ తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని వారికి సూచించారు.జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో ఉన్న ఖాళీలను పరిశీలించి,వారు పెట్టుకున్న అర్జీల ప్రకారం పోస్టింగులను కల్పిస్తామని తెలిపారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సర్వేశ్వర్ రెడ్డి

**భద్రాచలం/దుమ్ముగూడెం,సూర్య( మేజర్ న్యూస్)**

జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. ఈ క్రమంలో, దుమ్ముగూడెం మండలం పర్వతాల, పెద్దనల్లబల్లి, ప్రగలపల్లి గ్రామ పంచాయతీలు, చర్ల మండలం దేవరపల్లి, ఆర్.కొత్తగూడెం, పెద్దమిడసలేరు గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.పరిశీలనలో ప్రతి కేంద్రంలో అభ్యర్థుల సౌకర్యాలు, కేంద్ర పరిసరాల శుభ్రత, ధృవపత్రాల సమర్పణ విధానం, సిబ్బంది సమర్థత, వరుసల ఏర్పాట్లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, సర్వేశ్వర్ రెడ్డి, గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధతో తమ విధులు నిర్వహించాలన్నారు.అభ్యర్థులు తమ దాఖలాలను నియమావళి ప్రకారం సమర్పించడం, కేంద్ర సిబ్బంది ప్రతి దశలో సమర్థంగా విధులు నిర్వర్తించడం ద్వారా, జిల్లా మొత్తం నామినేషన్ ప్రక్రియ సక్రమంగా, సమస్యలు లేకుండా సాగుతుందని పరిశీలకులు అన్నారు.ఈ పరిశీలనలో సంబం ధిత మండలాల ఎంపీడీవోలు తాసిల్దారులు పాల్గొన్నారు.








## సింగరేణి ఆధ్వర్యంలో ప్రారంభమైన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ పోటీలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్.

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియ రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ లో సింగరేణి ఆధ్వర్యంలో జరుగు కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ వేడుకకు గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ఏరియాల్లో క్రీడాకారులకు కబడ్డీ ప్రాక్టీస్ చేసుకునేవిధంగా సింతటిక్ కోర్టు ఏర్పాటుచేయాలని కోరారు, అదేవిధంగా కబడ్డీ,హాకీ, క్రికెట్ లాంటి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఒకవేళ గాయాలపాలయ్యితే వారికి యాజమాన్యం వేతనం ఆలస్యంగా చెల్లించడంవల్ల కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి వారికి ప్రతినెల వేతనం యాజమాన్యం త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాల్లో స్పోర్ట్స్ సూపర్వైజర్స్ ను నియమించాలని కోరారు, పాల్గొన్న 8 కోల్ మైన్స్ కంపెనీ క్రీడాకారుల,క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని మంచి ఫలితాలు సాధించాలని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు, జె.గట్టయ్య, వీరస్వామి,కత్తర్ల రాములు, సందబోయిన శ్రీనివాస్, మధు కృష్ణ, కమల్,తాతిదారులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో పోటీచేస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**

టి.జె. యస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బి. దేవదానం అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో టి. జె. యస్ అభ్యర్ధులను పోటీలో దింపి గెలిపించుకుంటామని, ఈజిల్లాలో ఖాయిలాపడిన కర్మాగారాలను పునరుద్ద రింప చేయుటకు, కొత్త కర్మాగారాలను నెలకొల్పుటకు ప్రభుత్వంతో పోరాడి సాదించి నిరుధ్యోగులకు ఉపాది అవకాశాలను కల్పించే గట్టి ప్రయత్నం చేస్తామన్నారు. యూరియా, డి. ఎ. పి, తదితర ఎరువులు అందుబాటులో ఉండునట్లు రైతులు పండించిన పంటలకు గిట్టుభాటు ధరలకొరకు, ఇందిరమ్మ ఇఢ్లకొరకూ, ఉద్యమకారుల సమస్యల పరిస్కారం కొరకూ పల్లెల్లో బస్తీ ధవాఖానాల కొరకు, రైతుల సంక్షేమం కొరకు పోరాడి పై నాయకులను, అధికారులను ఒప్పించి సదరు సౌకర్యాలను కల్పించుటకు పాటుపడతా మన్నారు. ఈ ఎన్నికల్లో వ్యూహరచన చేసి పోటీలో వున్న జనసమితి పార్టీ అభ్యర్దులను గెలిపించుటకు జిల్లాలోని ప్రముఖులైన ఐదుగురు నాయకులతో ఎన్నికల నిర్వహణ కమిటీని ఏర్పాటుచేసి ప్రచార భాధ్యతలను వారికి అప్పగించా మన్నారు. ఈ 5 మేన్ ఎన్నికల కమిటీలో తిప్పన సిద్ధులు తొలి, మలిధశల ఉద్యమకారుడు యమ్. రామనాధం.రాష్ట్ర కార్యదర్శి యస్. కె. నభీసాహెబ్ ,రాష్ట్రనాయకులు కె. కాంతారావు, జిల్లానాయకులు కె.. ఆంజనేయులు, లీగల్ అడ్వైజర్. ఈ ఎన్నికల్లో పోటీలో ఉన్న తెలంగాణ జనసమితి పార్టీ అభ్యర్దులకు ఓటు వేసి గెలిపించాలనీ ఓటరు మహాశయు లను కోరుతున్నారు.ఈ సమావేశంలో యస్. డి. టి.హుస్సేన్, పట్టణ ఆధ్యక్షులు, కె.ఆంజనేయులు, లీగల్ సెల్ అడ్వైజర్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు సిబ్బందికి యోగా తరగతులు

**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)**

మండలాపరిధిలో హేమచంద్రాపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శుక్రవారం పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది,ఆర్మడ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు,సిబ్బంది శారీరక ధృఢత్వంతో పాటు,మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ తెలిపారు. యోగా,ధ్యానం వంటిని అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా,చురుకుగా పాల్గొనవచ్చని డిఎస్పీ అన్నారు.కావున పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, 3టౌన్ సీఐ శివప్రసాద్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవ స్థాన కార్య నిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి శుక్రవారం పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవ స్థాన అర్చకులు, భక్తులు జన్మ స్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హార తులు, నివేదన, నీరాజన మంత్ర పుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్ధప్రసాదములు స్వీకరిం చారు.ఈ కార్యక్రమములలో పాలకమండలి ధర్మకర్తలు చెవుగాని పాపా రావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**

జిల్లా కేంద్రమైన సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని అంబేద్కర్ భవన్( మాదిగ సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న అధ్యక్షత వహించగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ పాల్గొని మాట్లాడుతూ పూలే మహారాష్ట్రలోని పూణే ప్రాంతంలో ఏప్రిల్ 11, 1827న జన్మించడం జరిగిందని తెలిపారు. తన తండ్రి గారైన గోవిందరావు పూలే పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. సావిత్రిబాయి పూలేను వివాహం చేసుకున్న పూలే ఆమెకు స్వయంగా విద్యను నేర్పుతూ 1848 లో దళిత బాలికల పాఠశాలను ఏర్పాటు చేశారు. ఆ పాఠశాలకు ఉపాధ్యాయురాలిగా భార్య సావిత్రిబాయి పూలే భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా వ్యవహరించారు మహాత్మ జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య జిల్లా నాయకులు కొత్తూరు మదనయ్య, ఆవునూరి సంజీవరావు,బొంకూరి పోషం కూరగాయల శ్రీను, మాటేటి అంజయ్య, మద్దికుంట గణేష్, కొత్తూరు చుక్కయ్య, నమిల్ల మధు, తదితరులు పాల్గొన్నారు.





## సికిల్ సెల్‌ను ముందుగానే గుర్తిస్తే వ్యాధి నియంత్రణ సాధ్యమే

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాచలం, దుమ్ముగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**

జిల్లాలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సికిల్ సెల్, తలసీమియా ప్రత్యేక వైద్య శిబిరాల తొలి రోజు, దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో జరిగిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సికిల్ సెల్, తల సేమియా ముందుగానే గుర్తించడం అత్యంత కీలకమని, రక్తహీనత లక్షణాలు కనిపించిన ప్రతి ఒక్కరూ తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధులు దీర్ఘకాలిక రక్తసంబంధ సమస్యలు కావడంతో, సమయానికి పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనలు పాటించి, అవసరమైన మందులు వాడితే వ్యాధి తీవ్రతను పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు.సికిల్ సెల్, తలసీమియా వంటి రక్తవ్యాధులపై అవగాహన గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ఇంకా పెరగాల్సి ఉందని , ఈ రెండు రోజుల శిబిరాలు ప్రజలకు సరైన మార్గదర్శకత్వాన్ని అందించడానికి ఉపయోగపడతాయని చెప్పారు. దూరప్రాంతాల ప్రజలు కూడా ఈ సేవలను సులభంగా పొందేలా ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల వరకు ఈ అవగాహన కార్యక్రమాలను విస్తరించే దిశగా ఆరోగ్య శాఖకు సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక్కసారి అయినా రక్తపరీక్ష చేయించుకోవడం కుటుంబ ఆరోగ్య భద్రతకు ఎంతో అవసరమని ఆయన సూచించారు.నరసాపురం శిబిరంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ఉచిత రక్తపరీక్షలు, వైద్యుల సలహాలు, అవసరమైన మందులు పొందారు. మహిళలు, యువకులు, వృద్ధులు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ సేవలను వినియోగించుకున్నారు. వైద్య బృందాలు ప్రజలకు వ్యాధుల లక్షణాలు, జాగ్రత్తలు, చికిత్స విధానాలపై అవగాహన కల్పించాయి.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది, అంగ న్వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు

**ప్రారంభించిన డైరక్టర్ ఎల్.వి.సూర్యానారాయణ**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-**

సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రుద్రాంపూర్ లోని ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియంలో ఈనెల 28 నుండి 30 తారీఖులలో నిర్వహించే కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటలు (లీగ్ కమ్ నాకౌట్) ప్రారంభం అయ్యాయి. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం .షాలేం రాజు అధ్యక్షత వహించిన ఈ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిథులుగా డైరక్టర్( పి, పి) వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ, ఎం) ఎం.తిరుమల రావు, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్‌టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహా రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ హాజరైయ్యారు. ముందుగా పాఠశాలల విద్యార్థుల స్కౌట్స్ కలర్ పార్టీ వారు అతిథులని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముఖ్య అతిథి సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ ఒలంపిక్ పతాక ఆవిష్కరణ చేసి, బెలూన్ లను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య, విశిష్ట అతిథులు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి



పురుషుల కబడ్డీ పోటీలను (లీగ్ కమ్ నాకౌట్) సింగరేణి కొత్తగూడెం ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని, క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయ న్నారు.ఈ క్రీడా పోటీలలో గెలుపు ఓటములను సమానముగా తీసుకోవాలని తెలుపుతూ ఈ పోటీలలో పాల్గొనే కోల్ ఇండియా పరిధిలోని లోని 8 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, ఈసిఎల్, ఎన్‌సిఎల్, ఎస్ఈసిఎల్, ఎంసిఎల్, డబల్యూసిఎల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు ఎటువంటి గాయాలు తగలకుండా జాగ్రతలు తీసుకుంటూ, స్నేహభావం తో ఈ 3 రోజుల కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

## మోడల్ ఫామ్ డెమో హౌస్ రైతులకు మార్గదర్శకంగా మారాలి : కలెక్టర్ జితేష్ వి పాటిల్

**బూర్గంపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో వ్యవసాయ ఆధారిత బహుముఖ ఆదాయ వనరులను గ్రామస్థులకు చేరువ చేయడం లక్ష్యంగా రూపొందించిన మోడల్ ఫామ్ డెమో హౌస్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం సందర్శించారు.గ్రామీణాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహంపై దృష్టి సారించి రూపొందించిన ఈ మోడల్ ఫార్మ్ జిల్లా స్థాయిలో ఒక ఆదర్శ ప్రదర్శనగా నిలుస్తోందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న భూములను సక్రమ ప్రణాళికతో వినియోగిస్తే గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన ఆదాయ వనరులు సృష్టించడం సాధ్యమవుతుందని అన్నారు. మొరంపల్లి బంజార గ్రామంలో 15 గుంటల నిరుపయోగ భూమిని ఉపయోగించి కూరగాయల సాగు, బంతిపూల పెంపకం, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం వంటి పలు విభాగాలను సమగ్ర ప్రదర్శన రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులు, మహిళా సంఘాలు, యువతకు ప్రత్యక్ష అవగాహన కలిగించడానికి ఈ మోడల్ ఫామ్ ఉపయుక్తంగా ఉండాలని తెలిపారు.కౌజు పిట్టలు, చేపల పెంపకం కొరకు జిల్లా కలెక్టర్ అందించిన నమూనా ఆధారంగా ప్రత్యేక షెడ్‌ను నిర్మించడం పూర్తయ్యిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. షెడ్లు నీడ, గాలి ప్రసరణ, శుభ్రత, నిర్వహణ సౌకర్యాలను ప్రతిబింబిస్తూ రూపొందించబడినట్లు తెలిపారు. ఈ మోడల్‌ను ఆధారంగా తీసుకుని ఇతర గ్రామాల్లో కూడా ఇలాంటి విభాగాలను అభివృద్ధి చేయడానికి కలెక్టర్ సూచనలు ఇచ్చారు.ప్రస్తుతం ఈ మోడల్ ఫార్మ్ నిర్వహణను స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. సి సి లీలావతి, వివో ఏ భారతీ సమన్వయంతో ఏపీఎం హేమంత్ పర్యవేక్షణలో రోజువారీ పనులు జరుగుతున్నాయి. .జిల్లాలో ఇలాంటి మోడల్ ఫార్మ్‌లు పెరిగితే రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందే అవకాశాలు అధికమవుతాయని,



సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మోడల్ ఫార్మ్‌ను శిక్షణ కేంద్రంగా వినియోగించి రైతులకు, మహిళా సంఘాలకు, యువతకు ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.